PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్   సంపుటి 01   సంచిక 64   ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు   మంగళవారం   09జూన్ 2026   వెల -3   పేజీలు -8

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం...

## రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీ

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం

మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన

గాయపడిన వారికి రూ. 50 వేల ఆర్థిక సహాయం

ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి పరిహారం చెల్లింపు

బాధితులకు స్థానిక అధికారులు అన్ని విధాలా సాయం చేస్తున్నారని వెల్లడి

విశాఖ

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది మృతి

ఘటనపై వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు

బాధితులకు అత్యుత్తమ వైద్యం అందించాలని ఆదేశం

సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచన

మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన

విశాఖ



## ఇరాన్‌కు వెళ్లొద్దు.. ఆ దేశంలో ఉన్నవారు వెంటనే వచ్చేయండి: భారతీయులకు కేంద్రం సూచన

ఇరాన్‌కు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని భారతీయులకు సూచన

ఇరాన్‌లో ఉన్నవారు వెంటనే దేశం విడిచి రావాలని విజ్ఞప్తి

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలే కారణం

ఇరాన్‌పై ఇజ్రాయెల్.. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో నిర్ణయం

పశ్చిమాసియాలో తాజా పరిణామాలతో భారత ప్రభుత్వం అప్రమత్తం

ఢిల్లీ



## ఎబోలాపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి అప్రమత్తం: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిఘా కట్టుదిట్టం!



ఎబోలాపై దామోదర్ రాజనర్సింహ సమీక్ష

విమానాశ్రయంలో స్క్రీనింగ్, సర్వెలెన్స్‌ను కట్టుదిట్టం చేసినట్టు వెల్లడి

ఇద్దరు ప్రయాణికులకు ఎబోలా నెగెటివ్ వచ్చిందన్న మంత్రి

తెలంగాణ

## విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

### హాట్ మెటల్ పడి ఎనిమిది మంది సజీవ దహనం

హాట్ మెటల్ ల్యాడిల్స్ కిందపడి సజీవదహనం

స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన

పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు

మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన



విశాఖ

విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో సోమవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో

## ఏపీలో రాజ్యసభ ఎన్నికలు...

### నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు

టీడీపీ అభ్యర్థులుగా సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ

అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో నామినేషన్ పత్రాలు దాఖలు

అభ్యర్థులను శనివారమే ప్రకటించి బీ-ఫారాలు అందించిన చంద్రబాబు

మిత్రపక్షం జనసేన తరపున లింగమనేని రమేష్ కూడా నామినేషన్

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరపున రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపికైన సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ సోమవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు,



## 2027 నాటికి భూ రికార్డులు క్లీన్: సిద్ధాంతంలో సీఎం చంద్రబాబు

పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో 'మీ భూమి - మీ హక్కు' సభ

సీఎం చంద్రబాబు కీలక ప్రకటనలు

2027 నాటికి రాష్ట్రంలోని భూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన

కరెన్సీ నోట్ల తరహా భద్రతా ప్రమాణాలతో కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ల జారీ

గొడ్డలి పట్టుకునే వారికి నాగలి పట్టే రైతుల కష్టాలు తెలియవంటూ తీవ్ర విమర్శలు

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిని సమంగా అందిస్తున్నామని వెల్లడి



పశ్చిమ గోదావరి జిల్లా/సిద్ధాంతం

పశ్చిమ గోదావరి జిల్లాలో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు పెద్దపీట వేస్తామని హామీ

పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో సోమవారం నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటనలు చేశారు. 2027 నాటికి రాష్ట్రంలోని భూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన చేసి, ప్రతి రైతు చేతిలో తప్పులు లేని పట్టాదారు పాస్‌బుక్ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల నిర్వహణలో జరిగిన అవకతవకల కారణంగా రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, పచ్చని గోదావరి జిల్లాల్లో సైతం భూవివాదాలకు ఆజ్యం పోశారని ఆయన ఆరోపించారు. రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర: కిషన్ రెడ్డి



కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి

రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని వెల్లడి

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య

తెలంగాణ

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 8 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ఆయన ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్ష నిర్వహించి, సహాయక చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాద తీవ్రత, ప్రస్తుత పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం, సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్లాంట్‌లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రమాద స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షించాలని స్థానిక మంత్రులను, యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## ఇరాన్‌కు వెళ్లొద్దు.. ఆ దేశంలో ఉన్నవారు వెంటనే వచ్చేయండి: భారతీయులకు కేంద్రం సూచన

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరడంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు ప్రయాణాలు మానుకోవాలని, ఇప్పటికే అక్కడ ఉన్నవారు వెంటనే దేశం విడిచి వచ్చేయాలని తన పౌరులకు నేడు మరోసారి సూచించింది. ఈ మేరకు టెహరాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది.

"ఈ ప్రాంతంలోని తాజా పరిణామాల దృష్ట్యా ఇరాన్‌కు ఎలాంటి ప్రయాణాలు చేయవద్దని మా పాత సలహాను పునరుద్ఘాటిస్తున్నాం. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు కూడా అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా దేశం విడిచి వెళ్లాలని సూచిస్తున్నాం" అని ఎంబసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

ఇటీవల ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు, ప్రతిదాడులు పెరిగాయి. ఇరాన్‌లోని మహ్‌షహర్ ప్రాంతంలో ఉన్న పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌పై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించింది. మరోవైపు, సోమవారం ఉదయం ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రయోగించిన క్షిపణులన్నింటినీ విజయవంతంగా అడ్డుకున్నామని ఐడీఎఫ్ తెలిపింది. ఈ దాడుల నేపథ్యంలోనే భారత్ ఈ ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది.

ఇజ్రాయెల్ గనక దక్షిణ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ఇజ్రాయెల్, దాని మద్దతుదారులపై వినాశకరమైన దాడులు తప్పవని ఇరాన్ కమాండర్ అలీ అబ్దుల్లాహీ హెచ్చరించారు. అమెరికా పచ్చజెండా ఊపడంతోనే ఇజ్రాయెల్ ఫాస్పరస్ బాంబుల వంటి నిషేధిత ఆయుధాలను వాడుతూ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖొమైనీ, ఇతర సైనిక ఉన్నతాధికారులు మరణించడంతో ఈ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్ పలుచోట్ల డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసింది. ఏప్రిల్ 8న కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ, ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, శాంతి స్థాపన కోసం ఇరాన్, అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నట్లు కూడా నివేదికలు వస్తున్నాయి.

## ఎబోలాపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి అప్రమత్తం: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిఘా కట్టుదిట్టం!

ప్రపంచాన్ని టెన్షన్ పెడుతున్న ఎబోలా వైరస్ నియంత్రణపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్విలెన్స్‌ను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై విమానాశ్రయం నుంచే 21 రోజుల పాటు కఠిన పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

విదేశీ ప్రయాణికులతో కమ్యూనికేషన్ సులువుగా ఉండేందుకు ఎయిర్‌పోర్ట్‌లో ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషలు తెలిసిన సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం హెల్త్, పోలీస్, ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం లేదా తప్పుడు అడ్రస్‌లు ఇచ్చే ప్రయాణికులపై ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో నమోదైన ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగెటివ్ వచ్చిందని, అయితే నిర్ధారణ కోసం మరోసారి నమూనాలను పరీక్షకు పంపామని మంత్రి తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం గాంధీ ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డులను సిద్ధం చేశామన్నారు. సీసీఎంబీకి టెస్టింగ్ కిట్లు అందాయని, పరీక్షలు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని... కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## 2027 నాటికి భూ రికార్డులు క్లీన్: సిద్ధాంతంలో సీఎం చంద్రబాబు

2027 నాటికి భూ రికార్డుల ప్రక్షాళన

గత ప్రభుత్వ నిర్వాకాల వల్ల భూ రికార్డులు పూర్తిగా తారుమారయ్యాయని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన కీలక సమాచారాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లాంటి ప్రమాదకరమైన చట్టాన్ని రద్దు చేశామని గుర్తుచేశారు.

ప్రస్తుతం జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్‌లకు కరెన్సీ నోట్ల తరహాలో క్యూఆర్ కోడ్‌తో పాటు అత్యంత పటిష్ఠమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని వివరించారు. రికార్డుల ప్రక్షాళన ఒక సంక్లిష్టమైన ప్రక్రియ అని, గత పాలకులు సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దడానికి సుమారు మూడేళ్ల సమయం పడుతుందని అంచనా వేశారు. 2027 నాటికి రాష్ట్రంలోని ప్రతి రైతుకు కచ్చితమైన, వివాదరహితమైన పాస్‌బుక్ అందించి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు.

రెవెన్యూ శాఖలో సమూల మార్పులు

భూ రికార్డుల వ్యవస్థలో పారదర్శకత, భద్రతకు పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా బ్లాక్‌చెయిన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను అమలు చేస్తున్నామని, దీని ద్వారా ప్రతి భూమి యూనిట్‌కు ఒక శాశ్వత బ్లాక్‌చెయిన్ ఐడీ కేటాయిస్తామని వెల్లడించారు. ఈ విధానంతో రికార్డులను ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు.

ఇప్పటికే 'రీ-సర్వే 2.0' కింద 1,836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ (=ా=) పూర్తి చేశామని, విక్రయం, బహుమతి, విభజన వంటి 9 లక్షల లావాదేవీలకు 100 శాతం ఆటోమేటిక్ మ్యుటేషన్ ప్రక్రియను అమలు చేస్తున్నామని తెలిపారు. వాట్సాప్ ద్వారా మ్యుటేషన్ దరఖాస్తు చేసుకునే, దాని స్థితిని తెలుసుకునే సౌకర్యం కల్పించామన్నారు.

వారసత్వ హక్కుల బదిలీని సులభతరం చేశామని, రూ.10 లక్షల లోపు విలువైన ఆస్తులకు కేవలం రూ.100 నామమాత్రపు రుసుముతో బదిలీ చేస్తున్నామని వివరించారు. తిరుపతి జిల్లాలో దశాబ్దాలుగా నలుగుతున్న శెట్టిపల్లి గ్రామ భూముల వివాదాన్ని పరిష్కరించామని, 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీసు ఇనామ్ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని గుర్తుచేశారు.

గొడ్డలి పార్టీకి రాజకీయ అర్హత లేదు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతిపక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గొడ్డలి పట్టే చేతులకు నాగలి పట్టే రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయి? కోడికత్తి డ్రామాలు ఆడేవారికి వరికోతల గురించి ఏం తెలుస్తుంది?" అంటూ ఎద్దేవా చేశారు. గంజాయి

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత విషాదకరం: వైఎస్ జగన్

ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.స్టీల్ మెల్టింగ్ షాప్-2 (ఎస్ఎంఎస్-2)లో హాట్ మెటల్ బకెట్లు కూలిపోవడంతో లిక్విడ్ స్టీల్ కార్మికులపై పడటం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైఎస్ జగన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

ఎనిమిది మంది కార్మికులు సజీవ దహనం కాగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 విభాగంలో ఈ విషాదం ఘటన చోటుచేసుకుంది.

స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో కన్వేయర్ ద్వారా హాట్ మెటల్ (మరుగుతున్న ఉక్కు ద్రవం) ఉన్న ల్యాడిల్స్‌ను తరలిస్తుండగా అవి ఒక్కసారిగా కుప్పకూలాయి. దీంతో అత్యధిక ఉష్ణోగ్రత వద్ద ఉన్న ఉక్కు ద్రవం... కింద పనిచేస్తున్న కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, సమీపంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ప్లాంటు అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఈ ఊహించని దుర్ఘటనతో స్టీల్ ప్లాంటులో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల ప్రాథమిక కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

## ఏపీలో రాజ్యసభ ఎన్నికలు... నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు

కార్యకర్తలతో కలిసి వారు తమ నామినేషన్లను సమర్పించారు. అంతకుముందు, వారు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ముగ్గురి పేర్లను ఖరారు చేసి, వారికి బీ-ఫారాలను అందజేశారు. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల విధేయతను పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గానికి చెందిన సాన సతీష్‌కు తిరిగి అవకాశం కల్పించగా, యువతకు ప్రాతినిధ్యంగా చింతకాయల విజయ్‌ను, పార్టీకి సుదీర్ఘకాలంగా అండగా ఉంటున్న విద్యావేత్త భాష్యం రామకృష్ణను అభ్యర్థులుగా ఎంపిక చేశారు.

కాకినాడకు చెందిన సాన సతీష్ ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలోనూ పార్టీకి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారుడైన విజయ్, గతం ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ ఆదేశాల మేరకు వెనక్కి తగ్గి క్రమశిక్షణతో పనిచేశారు.

ఇదే సమయంలో, కూటమిలోని జనసేన పార్టీ తరపున లింగమనేని రమేష్ కూడా తన నామినేషన్ దాఖలు చేశారు. అయితే, టీడీపీ అభ్యర్థుల జాబితాలో మహిళలకు స్థానం కల్పించలేదని వైసీపీ విమర్శించింది. జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా, అసెంబ్లీలో కూటమికి ఉన్న భారీ సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థుల విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర: కిషన్ రెడ్డి

నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు.

గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు.

భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు.

రాష్ట్రంలో భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులు చెల్లించాల్సిన ఆదాయపు పన్నును ప్రభుత్వమే స్వయంగా చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో పార్టీ రాజకీయ ఉనికిని బలోపేతం చేయడంతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగా కేంద్రమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

## సినిమా

# ఎమ్మెస్ సుబ్బులక్ష్మి పాత్రలో రష్మిక...!



**ప్రముఖ గాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో రష్మిక మందన్న**

**'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్**

**ఇటీవల రష్మికపై సీక్రెట్ గా లుక్ టెస్ట్ నిర్వహించిన చిత్రబృందం!**

**గతంలో సాయి పల్లవి, రుక్మిణి వసంత్ పేర్లు పరిశీలన**

భారతదేశం గర్వించే ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసురాలు, భారతరత్న ఎమ్మెస్ సుబ్బులక్ష్మి జీవిత కథ ఆధారంగా ఓ భారీ బయోపిక్ రాబోతున్న సంగతి తెలిసిందే. జాతీయ అవార్డు గ్రహీత, 'జెర్సీ' చిత్ర దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తున్నారు. అయితే, ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషించేది ఎవరనే దానిపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడినట్లు తెలుస్తోంది. ఈ అరుదైన అవకాశం 'నేషనల్ క్రష్' రష్మిక మందన్నను వరించినట్లు సమాచారం.

ఫిల్మ్ నగర్ వర్గాల ప్రకారం, ఇటీవల చిత్రబృందం రష్మికపై రహస్యంగా ఒక లుక్ టెస్ట్ నిర్వహించింది. సాంప్రదాయ గెటప్‌లో రష్మిక అద్భుతంగా సరిపోయిందని, ఆమె హావభావాలు చూసి దర్శకుడు గౌతమ్ తిన్ననూరి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని తెలుస్తోంది. దీంతో ఈ పాత్రకు ఆమెను దాదాపు ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

నిజానికి ఈ బయోపిక్ ప్రకటించినప్పటి నుంచి కథానాయికగా పలువురి పేర్లు వినిపించాయి. మొదట సాయి పల్లవి, ఆ తర్వాత కన్నడ నటి రుక్మిణి వసంత్ పేర్లను పరిశీలించినట్లు వార్తలొచ్చాయి. అయితే, తాజా పరిణామాలతో వారందరినీ వెనక్కి నెట్టి రష్మిక ఈ అవకాశాన్ని దక్కించుకున్నట్లు కనబడుతోంది. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రష్మిక కెరీర్‌లో ఈ బయోపిక్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 50 ఏళ్ల బ్లాక్ హోల్ మిస్టరీ వీడింది!

పాలపుంత మధ్యలో బ్లాక్‌హోల్ నుంచి గాలులు వీస్తున్నట్టు గుర్తింపు

శాస్త్రవేత్తల 50 ఏళ్ల అన్వేషణకు దొరికిన కీలక ఆధారం

అల్మా టెలిస్కోప్ డేటాతో రహస్యాన్ని ఛేదించిన పరిశోధకులు

ఈ గాలులు నక్షత్రాల ఏర్పాటును నెమ్మదింపజేస్తాయని వెల్లడి

మన పాలపుంత (వీఅశ్రీనిఎ ఔఎ) మధ్యలో ఉన్న భారీ కృష్ణబిలం (బ్లాక్‌హోల్) 'సగిటారియస్ ఏ' నుంచి వెలువడుతున్న ఉష్ణ పవనాలను శాస్త్రవేత్తలు తొలిసారిగా గుర్తించారు. దాదాపు 50 ఏళ్లుగా ఖగోళ శాస్త్రవేత్తలకు అంతుచిక్కని ఈ రహస్యాన్ని తాజా పరిశోధన ఛేదించింది. చిలీలోని అటాకామా లార్జ్ మిల్లీమీటర్/సబ్‌మిల్లీమీటర్ అరే (ఉూాహీూ) రేడియో టెలిస్కోప్ ద్వారా సేకరించిన డేటాతో ఈ కీలక ఆవిష్కరణ చేశారు.

నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీకి చెందిన ఎలెనా ముర్చికోవా, మార్క్ గోర్స్కి నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన చేసింది. ఐదేళ్ల పాటు సుమారు 100 గంటల పాటు గెలాక్సీ కేంద్రాన్ని పరిశీలించి, కార్బన్ మోనాక్సైడ్ (జూ) వాయువు కదలికలను మ్యాప్ చేశారు. ఈ ప్రక్రియలో బ్లాక్‌హోల్ నుంచి వెలువడే రేడియో తరంగాలను జాగ్రత్తగా వేరుచేసి, అత్యంత స్పష్టమైన చిత్రాన్ని రూపొందించారు. ఈ చిత్రంలో బ్లాక్‌హోల్ చుట్టూ ఉన్న శీతల వాయువులో కోన్ ఆకారంలో ఒక ఖాళీ ప్రదేశం ఉన్నట్లు కనుగొన్నారు. దీని పొడవు సుమారు మూడు కాంతి సంవత్సరాలు ఉంటుందని అంచనా.

నాసాకు చెందిన చంద్ర ఎక్స్‌రే అబ్జర్వేటరీ డేటా కూడా ఇదే ప్రాంతంలో వేడి వాయువు నిండి ఉన్నట్లు నిర్ధారించింది. దీనిని బట్టి బ్లాక్‌హోల్ నుంచి వీస్తున్న వేడిగాలులే చుట్టుపక్కల ఉన్న శీతల వాయువును పక్కకు నెడుతున్నాయని శాస్త్రవేత్తలు నిర్ధారణకు వచ్చారు.

సాధారణంగా క్రియాశీల బ్లాక్‌హోల్స్ నుంచి శక్తివంతమైన గాలులు వెలువడతాయి. అయితే, మన గెలాక్సీలోని 'సగిటారియస్ ఏ' వంటి నిశ్శబ్ద బ్లాక్‌హోల్స్ నుంచి కూడా ఇలాంటి బలహీనమైన గాలులు వెలువడతాయని ఈ పరిశోధన తొలిసారిగా నిరూపించింది. ఈ గాలులు అంత శక్తివంతమైనవి కాకపోయినా, అవి నక్షత్రాల ఏర్పాటు ప్రక్రియను నెమ్మదింపజేయగలవని పరిశోధకులు తెలిపారు. ఈ గాలుల వేగం, కదలికలపై మరింత స్పష్టత కోసం మరిన్ని పరిశీలనలు అవసరమని వారు పేర్కొన్నారు. ఈ తాజా ఆవిష్కరణ వివరాలను 'ది ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్'లో ప్రచురించారు.

# పెండింగ్ గ్రీవెన్సులను బియాండ్ SLA లోగా పరిష్కరించండి

**ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి**

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన 313 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ,(కింగ్ )



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిహా దరఖాస్తులను నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధి లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు.హాసోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి, శాఖల మధ్య సమన్వయంతో లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 10 నుంచి 19 వరకు ప్రభుత్వం ప్రత్యేక థీమ్‌లతో నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా జూన్ 13న జిల్లాలో "బంగారు కుటుంబం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 వేల మంది పాల్గొనేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్య ప్రణాళికాధికారి (సీపీఓ)ను నోడల్ అధికారిగా నియమించినట్లు పేర్కొంటూ, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు.

అలాగే జూన్ 10 నుంచి 20 వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఔట్‌రీచ్ కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారుల అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన 'తల్లికి వందనం'కు సంబంధించిన సమస్యల పరిష్కారంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చోటుచేసుకోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గడువు దాటిన (బియాండ్ ఎస్ఎల్ఏ) ఫిర్యాదులను అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పొడిగింపులు ఉండవని తెలిపారు. ప్రస్తుతం వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్సులను తక్షణమే పరిష్కరించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను క్లియర్ చేయాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఏ కేసులను వెంటనే పరిష్కరించని అధికారులపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రీ-ఓపెన్ కేసులను వచ్చే సోమవారం నాటికి పూర్తిగా క్లియర్ చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో విఫలమయ్యే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.హా వివిధ అభివృద్ధి పనుల అమలులో శాఖల మధ్య సమన్వయ లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో అధికారులు సున్నితంగా స్పందిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అక్షరాంధ్ర, యోగాంధ్ర, యూనిఫైడ్ ఫ్యామిలీ డేటా అప్‌డేట్, స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డు తదితర కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు.

పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులు

1) మిడ్తూరు మండలం, తలముడిపి గ్రామానికి చెందిన బి. చిన్నస్వామి తనకు సర్వే నెం.273లో 2.75 ఎకరాల భూమి ఉందని పేర్కొంటూ, ఆ భూమికి పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

2) రుద్రవరం మండలం, ముత్తలూరు గ్రామానికి చెందిన సంగ రామసుబ్బయ్య తనకు చెందిన వ్యవసాయ భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదైందని, సంబంధిత రికార్డులను పరిశీలించి సవరణ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3) సిరివెళ్ల మండలానికి చెందిన జి. నారాయణ తనకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ప్రయోజనం అందలేదని పేర్కొంటూ, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

# ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా ఇన్‌చార్జి మంత్రి

**ప్రతి శాఖ పనితీరులో క్రమంగా మెరుగుదల కనిపించాలి**

**ప్రభుత్వ కృషికి అనుగుణంగా అధికారులు ఫలితాలు చూపాలి**

**ప్రజాసేవలో జవాబుదారీతనం, పనితీరులో పురోగతి తప్పనిసరి**

**రాష్ట్రంలోనే జిల్లాను నంబర్‌వన్‌గా నిలబెట్టేందుకు సమష్టి కృషి అవసరం**

**సంక్షేమ పథకాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు రావాలి**

**క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అసలైన విజయ ప్రమాణం**

నంద్యాల ,(కింగ్ )






ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడం ప్రతి అధికారి బాధ్యత అనిహాజిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన వ్యవసాయం, ఉద్యానవనం, తాగునీరు, జలవనరులు, పబ్లిక్ హెల్త్, అటవీ శాఖ, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిగింది.హారాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, గిత్త జయసూర్య, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోనే జిల్లాను అభివృద్ధి, ప్రజాసేవ, పరిపాలనలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశాలు కేవలం పనుల పురోగతిని అంచనా వేసేందుకు మాత్రమే కాకుండా అధికారుల్లో మరింత ఉత్సాహం, బాధ్యత మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం చూపుతున్న అంకితభావం, కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధిస్తోందని, దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతోందని తెలిపారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం, పెద్ద పారిశ్రామిక సంస్థలు తక్కువ సమయంలోనే రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా గుర్తించడం ప్రభుత్వ సమర్థ పాలనకు నిదర్శనమన్నారు. పుట్టపర్తిలో ప్రారంభించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేసి రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు

# కలుషిత మంచినీటి సరఫరాపై గంటా ఆగ్రహం

## పీజీఆర్ఎస్ లో

విశాఖపట్నం,(కింగ్ )
భీమిలి మండల పరిషత్ ఆవరణలోని నిర్మించిన నూతన భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ భవనంలో నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్



(సీవీఏపీ) కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. జీవీఎంసీ 2 వ వార్డు పరిధిలోని సంతపేట సమీపంలో పైప్ లైన్ ద్వారా కలుషిత నీరు వస్తుందని ఒక బాటిల్ లో నీరు తీసుకువచ్చి ఎమ్మెల్యేకు చూపించగా, అధికారులపై గంటా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నీటి సరఫరా నిలిపి వేసి ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందించాలని.. యుద్ధప్రాతిపదికన పైప్ లైన్ మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. బిల్లాలమెట్ట హౌసింగ్ కాలనీలో అవకతవకల గురించి ఫిర్యాదు చేయగా తానే స్వయంగా వచ్చి తనిఖీ చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరారు.



మజ్జిపేటలో సాగులో ఉన్న రైతులు, పట్టాదారుల మధ్య నెలకొన్న వివాదాన్ని, రీ సర్వేలో జరుగుతున్న పొరపాట్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జీవీఎంసీ షాపులకు అడ్డంగా ఉంచిన కంటైనర్, అనధికార షాపులు తొలగించాలని సూచించారు.
భీమిలి జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఎమ్మార్వో పి.రామారావు, ఎంపీడీఓ నరసింహారావు, డిప్యూటీ ఎంపీడీఓ రమేష్ నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, కంటుభుక్త రామానాయుడు, గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, పరిమి భువనేశ్వరి, కొప్పుల కృష్ణ, జెర్రిపోతుల ప్రసాద్, గరికిన ఎల్లాజీ, చురకల రమణ, దండి వెంకటేష్, కనకల అప్పలనాయుడు, లొడగల అప్పారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ ఎంపీ గా చింతకాయల విజయ్ ఎన్నిక ద్వారా కేడర్ కు మరింత నమ్మకం



కొయ్యూరు ,(కింగ్ )
నిబద్ధత, నిజాయితీ కలిగిన చింతకాయల విజయ్ రాజ్యసభ ఎంపీ గా ఎన్నిక టీడీపీ యువ క్యాడర్ కు మరింత నమ్మకం పెంచుతుంది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వి ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా ఆయన రాజ్యసభ ఎంపీ గా ఎన్నిక కాబోతున్న చింతకాయల విజయ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో భారీ ప్రమాదం - 8 మంది కార్మికులు మృతి



విశాఖపట్నం,(కింగ్ )
విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు చనిపోయారు. పలువురు గాయపడ్డారు. స్టీల్‌ప్లాంట్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ప్రమాదం సంభవించింది. మంటలను అదుపుచేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనతో కార్మికులు, ఉద్యోగులు భయంతో బయటకు పరుగులు తీశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన హోం మంత్రి అనిత, విశాఖ ఎంపీ భరత్.

విశాఖపట్నం ,(కింగ్ )
ప్రమాదం ఏ విధంగా జరిగిందో ఉద్యోగులను అడిగి తెలుసుకుంటున్న హోం మంత్రి.ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.సహాయక చర్యలు, భద్రతా చర్యలు, బాధిత ఉద్యోగులకు అందిస్తున్న వైద్య సేవలపై మంత్రి ఆరా.గాయపడిన ఉద్యోగులకు అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించిన మంత్రి.





# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత విషాదకరం: వైఎస్ జగన్



విశాఖపట్నం,(కింగ్ )
.విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.స్టీల్ మెల్టింగ్ షాప్–2 (ఎస్ఎంఎస్–2)లో హాట్ మెటల్ బకెట్లు కూలిపోవడంతో లిక్విడ్ స్టీల్ కార్మికులపై పడటం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైఎస్ జగన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# క్వాలిఫైడ్ హోమియో వైద్యులకు హెచ్‌పీఆర్ ద్వారా మరింత గుర్తింపు

విశాఖపట్నం,(కింగ్ )
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ (××ూా) విశాఖ జిల్లా శాఖ కార్యనిర్వాహక సంఘం నగరంలోని ఇసుకతోట నందలి డాక్టర్ సునీత బ్లోసమ్ హోమియో క్లినిక్‌లో ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ వాకా సునీత నిర్వహణలో వారి




సర్వసభ్య సమావేశం జరిగినది.ఈ సందర్భంగా విశాఖ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి. రాఘవేంద్ర రావు మాట్లాడుతూ, "ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్" (ూదీణవీ) ద్వారా అమలులో ఉన్న హెచ్‌పీఆర్ (హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ ), హెచ్ఎఫ్ఆర్ (హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ ) నమోదులను ప్రతి హోమియో వైద్యుడు, ప్రతి హోమియో వైద్యశాల తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.హెచ్.పీ.ఆర్ అనేది పట్టభద్రులైన హోమియో వైద్య నిపుణుల యొక్క జాతీయ డిజిటల్ రిజిస్ట్రీ అని, ఇందులో నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక హెచ్.పీ.ఆర్ ఐడీ (గుర్తింపు) లభిస్తుందని తెలిపారు. అలాగే హెచ్.ఎఫ్.ఆర్ అనేది ప్రైవేటు క్లినిక్‌లను మరియు ఆసుపత్రులను జాతీయ డిజిటల్ రిజిస్ట్రీ యందు నమోదు ద్వారా వాటికి అధికారిక గుర్తింపు లభిస్తుందని డాక్టర్ వాకా సునిత పేర్కొన్నారు.ఆ విధంగా అర్హత కలిగిన హోమియో వైద్యుల ద్వారా నాణ్యమైన చికిత్సలతో ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని తద్వారా నకిలీ వైద్యులను గుర్తించి అరికట్టడంలో కూడా ఈ నమోదు ప్రక్రియ కీలక పాత్ర పోషిస్తుందని సంస్థ జాతీయ సభ్యులు డాక్టర్.జి.రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ ఎం. శివకాంతి, డాక్టర్ వై. సుధాకర్ , డాక్టర్ జగదాత్రి, డాక్టర్ ఆర్. శ్రీదేవి, డాక్టర్ ఎం. చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారని సంస్థ కార్యదర్శి డాక్టర్ రాజా శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# విశాఖ రైల్వే జోన్ సాధించడంలో బీజేపీ దే కీలక పాత్ర: పివిఎన్ మాధవ్

విశాఖపట్నం,(కింగ్ )
కేంద్రం ప్రకటించిన విశాఖ రైల్వే జోన్ కోసం భారతీయ జనతా పార్టీ ఎన్నో ఏళ్లుగా ప్రయత్నం చేస్తుంది.తన యువమోర్చా నాయకుడి గా ఉన్న సమయం నుండి రైల్వే జోన్ ప్రతిపాదనలు పలుమార్లు రాష్ట్ర బిజెపి నాయకుల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.రాష్ట్ర విభజన అనివార్యమైన సందర్భంలో కొంతమంది విభజన జరగట్లేదని,విభజన జరగదని,విభజన ఆపుతున్నామని చెప్పిన సందర్భంలో, రాష్ట్ర విభజన తప్పనిసరిగా జరిగి తీరుతుందని కానీ ఆంధ్ర రాష్ట్రానికి న్యాయంగా రావలసినటువంటి నిధులు,హక్కులు, రాష్ట్రానికి కావలసినటువంటి పోలవరం ప్రాజెక్ట్ మరియు రైల్వే జోన్ లాంటి ఇంచుమించుగా వందకు పైన రాష్ట్ర అవసరాల కోసం భారతీయ జనతా పార్టీ అప్పటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిందని తెలియజేశారు.ఆ తర్వాతే ఎన్నికల్లో ఏర్పడినటువంటి ఎన్డీఏ ప్రభుత్వం పలుమార్లు రైల్వే జోన్ విషయమే చర్చించడం జరిగింది.విశాఖ ఎంపీగా హరిబాబు పలుసార్లు కేంద్రానికి విన్నవించడం జరిగింది.ఉమ్మడి రాష్ట్రంలో బండారు దత్తాత్రేయ అప్పటికేంద్ర మంత్రి సురేష్ ప్రభు ని కలవడం జరిగింది.మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు జోన్ ప్రకటించిన తర్వాత త్వరగా చర్యలు తీసుకునే విధంగా పలుమార్లు ప్రయత్నాలు చేశారు.విశాఖ రైల్వే జోన్ కి భారతీయ జనతా పార్టీ చేసినటువంటి ప్రయత్నం మరి ఏ ఒక్కరు చేయలేదని



తెలియజేశారు.ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు పరశురామరాజు అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి సుజాత, కోశాధికారి ఎం నాగేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, పార్వతీపురం జిల్లా ఇన్చార్జి ప్రకాష్ రెడ్డి, శ్రీకాకుళం జిల్లా ఇన్చార్జ్ విజయనందరెడ్డి, ఏలూరు జిల్లా ఇన్చార్జి నరేంద్ర ప్రకాష్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసీల్దార్ రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు

గోకవరం ,(కింగ్ )



గోకవరం మండల రెగ్యులర్ తహశీల్దార్ గా పదోన్నతి పొందిన రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిసి టిడిపి నేతలు శుభాకాంక్షలు తెలిపారు . సోమవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయం నందు రాష్ట్ర టిడిపి కార్యదర్శి , కొత్తపేట నియోజవర్గ టిడిపి పరిశీలకులు కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, భూపతిపాలెం స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గళ్ళ రాము ఆయనను మర్యాదపరంగా కలిసి శాలువాతో సత్కరించి ,పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన రామకృష్ణకు పదోన్నతి రావడం ఎంతో సంతోషమని, ఇదే మండలానికి రెగ్యులర్ తహసీల్దార్ గా నియమించడం మండల ప్రజలకు ఎంతో ఆనందించదగే విషయమన్నారు. గోకవరం తహశీల్దార్ గా రామకృష్ణ బాధ్యతలు చేపట్టినాటి నుండి ఎన్నో రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించారన్నారు. రామకృష్ణ పనితీరు పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. విధి నిర్వహణ పట్ల క్రమశిక్షణ ,అంకితభావం ఆయనను భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే అవకాశం మెండుగా ఉందని తెలిపారు.

# చింతపల్లి ఉపాధి హామీలలో 5 కోట్లు అక్రమాలకు పాల్పడిన ఏపీఓ ను సస్పెండ్ చేయాలి

## ప్రజాసంకల్ప వేదిక అల్లూరు జిల్లా ఇంచార్జ్ డిమాండ్

నర్సీపట్నం ,(కింగ్ )





అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం ఉపాధి హామీలు 5 కోట్లు అక్రమాలకు పాల్పడిన ఏపీవో రాజును బాధ్యులుగా గుర్తించి అతన్ని సరండరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు, కానీ తక్షణమే సస్పెండ్ చెయ్యాలని ప్రజా సంకల్ప వేదిక అల్లూరి జిల్లా ఇంచార్జ్ ఉల్లి తలుపులు, రాష్ట్ర ఆర్టిఐ వైస్ ప్రెసిడెంట్ పి.సింగురు, జిల్లాయాంటీ కర్పషన్ పి.రవి ప్రసాద్ డిమాండ్ చేసారు. చింతపల్లి మండలంలో ఏపీవో గా పనిచేస్తున్న రాజు అక్రమాలు చీఫ్ విజిలెన్స్ విచారణలో నిర్ధారణ కావడంతో రాజును జిల్లా కార్యాలయానికి సరండర్ చేస్తూ సహకరించిన ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లను విధులనుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేయడం కాదని ఏపీవో ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో కొయ్యూరు మండలంలో పనిచేసినప్పుడు కూడా అక్రమాలకు పాల్పడినట్లుగా అప్పట్లో అనేక ఆరోపణలు వచ్చాయన్నారు. చింతపల్లి మండలంలో బయటపడ్డాయి అన్నారు. చింతపల్లి మండలంలో చెరువులు, తడపల్లి, గిల్లేలబంద, లాసరి గ్రామాలలో జరిగిన పనులు పై విచారణ జరిపి తమరెన్నో అక్రమాలు వెలుగులోకి వచ్చాయన్నారు. గిరిజనులను మోసం చేసిన ఏపీవో రాజు పై రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. కావున ఏపీవో రాజుకి జిల్లా అధికారులు వత్తాసు పలకకుండా తక్షణమే సస్పెండ్ చేయాలని ఉల్లి. తలుపులు, పాంగి సింగురు, పాడి రవిప్రసాద్ లు డిమాండ్ చేస్తున్నారు.

# పరవాడ మండలం కిసాన్ మోర్చ (బీజేపీ ) అధ్యక్షుడిగా నాగరాజు నియామకశీ

పరవాడ ,(కింగ్ )



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ లో భాజపా మండల సమావేశంలో నూతనంగా పరవాడ మండల కిషన్ మోర్చా అధ్యక్షుడిగా మాసవరపు నాగరాజు ని బిజెపి మండల అధ్యక్షులు పిల్లాసతీష్ నియమించారు నాగరాజు పట్టభద్రులైనా గత 15 సంవత్సరాలుగా స్వయంసేవక్ గా ఉంటూ పది సంవత్సరాల నుండి భాజపా మండల ఉపఅధ్యక్షునిగా పనిచేశారు జిల్లా ఉపాధ్యక్షులుగా బండారు రాజశేఖర్ ఆధ్వర్యంలో మోడీ సారధ్యంలో రైతుల కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు అందేటట్లు పార్టీని విస్తృతంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తానని మాసవరపు నాగరాజు తెలియజేశారు

# అక్రమంగా నిలువచేసిన రేషన్ బియ్యం పట్టివేత

రాజోలు, ,(కింగ్ )



అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం 17 బ్యాగులను సోమవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు.ములికిపల్లి గ్రామానికి చెందిన అబ్బు అనే వ్యక్తి కొద్ది నెలలుగా పేదల నుంచి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న వైనం.ఈ క్రమంలో లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసిన 4 క్వింటాళ్ల 25 కిలోల బియ్యం లూజు బస్తాలను షాప్ లో ఉండగా సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు. ఎవరైనా పీడీఎస్ రైస్ అమ్మినా,నిల్వ ఉంచినా,అక్రమంగా రవాణా చేసిన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించ్చిన అధికారులు.ఈ దాడుల్లో అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ ఆర్.శరత్,డిప్యూటీ తహసీల్దార్ సివిల్ సప్లైస్ షేక్ ఇస్మాయిల్,వీఆర్వో లు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రజల ఆశాకిరణం.. BSNL ఇంజనీర్ 'కాశీ' సేవలు చిరస్మరణీయం!

చింతూరు



విషమ పరిస్థితుల్లోనూ విధి నిర్వహణే ధ్యేయంగా, ప్రజా సేవలో తరిస్తూ ఏజెన్సీ ప్రాంత వాసుల గుండెల్లో నిలిచారు బి ఎస్ ఎన్ ఎల్ ఇంజనీర్ కాశీ. కొండ కోనలు, దట్టమైన అడవులతో కూడిన ఏజెన్సీ గ్రామాల్లో మొబైల్ సిగ్నల్ సమస్య వచ్చిందంటే అక్కడ మొదటగా వినిపించే పేరు 'కాశీ'. నెట్‌వర్క్ ఆగిపోతే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే గిరిజన ప్రాంతాల్లో, ఆయన అందిస్తున్న సేవలు అజరామరం, చిరస్మరణీయం.

అహర్నిశల శ్రమ.. నిరంతర స్పందన

ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కడ నెట్‌వర్క్ సమస్య తలెత్తినా, ఫిర్యాదు అందిన వెంటనే కాశీ స్పందించే తీరు అభినందనీయం. పగలు, రాత్రి అనే తేడా లేకుండా, వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ఆయన రంగంలోకి దిగుతారు.

ప్రకృతి సవాళ్లను అధిగమిస్తూ: కుండపోత వర్షాలు, మండుటెండలు, ప్రమాదకరమైన అటవీ మార్గాలు, నిలువెత్తు కొండలు.. ఇలా ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఆయన వెనకడుగు వేయరు.

కమ్యూనికేషన్ సారథి: గిరిజన ప్రజలు ప్రశాంతంగా ఫోన్లలో మాట్లాడుకోగలుగుతున్నారన్నా, విద్యార్థులు, యువత ఇంటర్నెట్ వినియోగించుకోగలుగుతున్నారన్నా దాని వెనుక కాశీ పడుతున్న నిరంతర శ్రమే ప్రధాన కారణం.

ంపైస్థాయి మద్దతు ఉంటే.. సేవలలో నవ శకం!

క్షేత్రస్థాయిలో కాశీ లాంటి సిబ్బంది ప్రాణాలకు తెగించి కష్టపడుతున్నప్పటికీ, వారికి ఉన్నతాధికారుల నుండి మరింత సాంకేతిక, పరిపాలనాపరమైన సహకారం అందాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

"ఫీల్డ్‌లో చెమటోడ్చే ఉద్యోగుల కష్టానికి తగిన ప్రోత్సాహం, అవసరమైన ఆధునిక వనరులు, వేగవంతమైన నిర్ణయాలు తోడైతే నెట్‌వర్క్ సమస్యలను మరింత వేగంగా, శాశ్వతంగా పరిష్కరించవచ్చు."

ఏజెన్సీప్రాంతాల్లో కిందిస్థాయిలో కాశీ లాంటి యోధులు శ్రమిస్తున్న తరుణంలో, పైస్థాయి నుండి యాజమాన్యం గనుక గట్టి మద్దతు అందిస్తే.. ఏజెన్సీలో బి ఎస్ ఎన్ ఎల్ సేవలు సరికొత్త ప్రమాణాలను సృష్టించడం ఖాయం.

ంసంస్థకు దక్కిన నిజమైన ఆస్తి

విధి పట్ల అంకితభావం, ప్రజల పట్ల జవాబుదారీతనం కలిగిన కాశీ లాంటి ఉద్యోగులు దీూచీూ సంస్థకు నిజమైన ఆస్తి. ఏజెన్సీ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి నెట్‌వర్క్ పునరుద్ధరణ కోసం శ్రమిస్తున్న కాశీ గారి సేవలకు గిరిజన ప్రజల తరఫున, 'పత్రిక' తరఫున హృదయపూర్వక అభినందనలు. ఇలాంటి నిబద్ధత గల అధికారులు మరికొందరు తయారవ్వాలని ఆకాంక్షిద్దాం.

# టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్‌లను సత్కరించిన

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

అమరావతి ,(కింగ్ )

ఏపీ అసెంబ్లీ సోమవారం జరిగిన రాజ్యసభ నామినేషన్ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్‌ల ను శాలువాతో సత్కరించి, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొని తన మద్దతు ప్రకటించారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై



## అవగాహన, అప్రమత్తత తప్పనిసరి...

## బీఎల్ఎలు బాధ్యతగా వ్యవహరించాలి...- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

రావులపాలెం ,(కింగ్ )

ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ( ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంపై ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రధానంగా బూత్ లెవెల్ ఏజెంట్లు అవగాహన పెంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆదివారం రావులపాలెం కాపు కళ్యాణ మండపం వద్ద ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు, ప్రధాన కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులకు సర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 15 నుంచి జూలై 15 వరకు క్షేత్రస్థాయిలో సర్ సర్వే జరుగుతుందని.. ఈ సమయంలో నియోజకవర్గ పరిధిలోని 262 బూత్ లకు సంబంధించిన బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్ లిస్టులను పరిశీలించి అర్హులైన వాటర్ల నమోదుపై దృష్టి సారించాలని కోరారు. ప్రతిఒక్క ఓటరు చేత ఫారం-2 సక్రమంగా పూర్తి చేయించి సమర్పించాలన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు, కో ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, యూనిట్ కో ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన

### కొత్త సాంకేతికత తో ప్రవేశపెట్టిన డిజిటల్ ప్లాట్‌ఫారమే

## ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్

### యాప్ లో ఎరువులు బుకింగ్ తో బ్లాక్ మార్కెటింగ్ కు చెక్

### జిల్లా వ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది రైతులు ఖరీఫ్ సీజన్లో 1,11,000 ఎకరాలలో సాగు

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

### జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి -జిల్లా వ్యవసాయ అధికారి ఎం వెంకట రామారావు

అమలాపురం,(కింగ్ )






రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయ రంగంలో విప్లవా త్మక మార్పులు తీసుకు వస్తూ, సరికొత్త సాంకేతికత తో ప్రవేశపెట్టిన డిజిటల్ ప్లాట్‌ఫారమే ఏపీ ఎయి మ్స్ 2.0 యాప్ అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు సోమవా రం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించిన అనంతరం పాత్రి కేయులతో మాట్లాడుతూ యాప్లో ఎరువులు బుకిం గ్తో బ్లాక్ మార్కెటింగ్ కు చెక్. పెట్టి సాఫీగా పంపిణీ చేయడానికి ఈ యాప్ ఉపకరిస్తుందన్నారు

సాగును బట్టి యూరియా, ఎరువుల కోట ఉంటుంద న్నారు రైతులు ఈ పంట లో నమోదయి నచ్చిన డీలర్ నుంచి ఎరువులు కొనుగోలు చేయవచ్చునని అమ్మిన వ్యాపారికి కొనుగోలు చేసిన వ్యక్తికి ఒకే రకమైన ఓటిపి జనరే ట్ అయ్యి మ్యాచింగ్ అవ్వ డం ద్వారా ఎరువులు సరఫరా పారదర్శంగా ఉంటుందన్నారు ఏపీ ఎయిమ్స్ యాప్ తో

రైతుల్లో డిజిటల్ చైతన్యంతో ఎరువుల పంపిణీలో రాష్ట్రప్రభుత్వం విప్లవాత్మకమైన అడుగు వేసిందన్నారు.యాప్లో ఎరువులు బుకింగ్ చేయా ల్సి ఉంటుందన్నారు జిల్లా వ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది రైతులు ఖరీఫ్ సీజన్లో 1,11,000 ఎకరాలలో సాగును చేపట్టారన్నారు వరి ఉద్యాన సాగులకు సంబంధించి జిల్లాలో 16000 మెట్రిక్ టన్నులు ఎరువుల అవసరం కాగా ప్రస్తుతం 7900 మెట్రిక్ టన్నుల అందుబాటులో ఉందన్నారు. జిల్లావ్యాప్తం గా 59, 600 మంది కౌలు రైతులు ఉన్నారన్నారు ఖరీఫ్ సాగు పనులు సమీపిస్తున్న వేళ ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుందన్నా రు. ఎరువుల సరఫరాలో ఇబ్బంది లేకుండా, రైతులకు సౌకర్యంగా ఉండేలా వినూత్న సాంకేతికతకు శ్రీకారం చుట్టిందన్నారు . ప్రభుత్వం ఎరువుల కృత్రిమ కొరత బ్లాక్ మార్కెటింగ్ కు ఆస్కారం లేకుండా డిజి టల్ సాంకేతికతతో చెక్ పెట్టి. ఏపీ. ఎయిమ్స్ యాప్ ను అందుబాటు లోకి తీసుకొచ్చి పాదదర్శ కతకు పెద్దపీట వేసిం దన్నారు ఇకపై యాప్ ఆధారిత పంపిణీ అందు బాటులోకి వచ్చిందన్నారు పంపిణీ సాగును బట్టి ఎరువులు నచ్చిన డీలర్ నుంచి కొనుగోలు చేసే వెసులుబాటును ఏపీ ఎయిమ్స్ యాప్ తో రైతు ల్లో డిజిటల్ చైతన్యం కల్పించి దళారీల దోపిడీకి బ్రేకులు వేసిందన్నారు

రసాయన ఎరువుల అతి వినియోగాన్ని తగ్గించేం దుకు శాఖా పరమైన సరికొత్త డిజిటల్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. రైతుకు ఎంత పాలం ఉంది అందులో ఏ పంట సాగు చేశారు. దానికి శాస్త్రీయం గా ఎంత మోతాదులో ఎరువులు అవసరం.. అనే ఖచ్చితమైన లెక్కల ఆధా రంగానే ఇకపై ఎరువులను విక్రయించనున్నారు.వాస్తవ సాగు దారులకు యూ రియా, డీఏపీ వంటి ఎరు వులు అవసరం మేరకు లభ్యత ఉంటుందని భరో సా ఇచ్చారు రైతులు తమకు ఇష్టమైన ప్రాంతం లోని విక్రయ కేంద్రాల నుం చి ఎరువులు తీసుకునే వెసులుబాటు ఈ యాప్లో ఉండన్నారు. ఎరువులపై కేంద్రం సబ్సిడీ భారీగా భరిస్తున్న నేపథ్యంలో అవి పక్కదారి పట్ట కుండా నిఘా విభాగాలు నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బంది. అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై చర్యలుం టాయని హెచ్చరించారు. ప్రతి రైతుకు సక్రమంగా ఎరువులు అందుతాయనీ. ఇందుకోసం రిటైల్ వ్యాపా రులను రైతు సేవా కేంద్రాలకు వ్యవసాయశాఖ మ్యాపింగ్ చేసిందన్నారు కౌలు రైతులు ఈ క్రాప్ లో నమోద అయితే ఎరువు లు యాప్ ద్వారా పొంద వచ్చునన్నారు ఈ డిజిటల్ ప్లాట్ఫా రం ద్వారా సాగు పద్ధతులు, సబ్సిడీలు, విత్తనాలు మొదలు కొని ప్రభుత్వ పథకాల వరకు ప్రతి వ్యవసాయ సమా చారాన్ని రైతులకు ఒకే క్లిక్‌తో మొబై ల్‌లోనే అందించడయికార్యకలాపాల సరళీకరణ చేయడంతో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది అధికారుల విధులను డిజిటలైజ్ చేయడం ద్వారా పారద ర్శకతను పెంచారన్నారు ఖపంటల సలహాలు ప్రస్తుత వాతావరణం, నేల స్వభా వాన్ని బట్టి ఏ పంటలు వేయాలి, ఎలాంటి సాగు పద్ధతులు పాటించాలనే విషయాలపై శాస్త్రవేత్తలు, నిపుణుల సలహాలు నేరుగా యాప్ ద్వారా అందుతాయన్నారు శాటిలైట్ ఇమేజరీ సహాయంతో పంటలకు వచ్చే తెగుళ్లు, వ్యాధులను ముందే పసిగట్టి, నివార ణోపాయా లను రైతులకు అలర్ట్స్ రూపంలో పంపు తుందన్నారు. ప్రకృతి వైపరీ త్యాల వల్ల పంట నష్టం వాటిల్లితే, రిమోట్ సెన్సింగ్ సాంకేతికత ద్వారా వేగంగా నష్టాన్ని అంచనా వేసి ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు త్వరగా పూర్త య్యేలా చేస్తుందన్నారు. రైతులు తమ పంటను లాభదాయకమైన ధరలకు అమ్ముకోవడానికి వీలుగా మార్కెట్ ధరల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసు కొనవచ్చునన్నారు

ఆధార్ లింక్డ్ ఐడీలు జియో-రెఫరెన్స్డ్ ల్యాండ్ రికార్డుల వల్ల అర్హులైన లబ్ధిదారులకు పథకాలు పారదర్శకంగా అందుతా యన్నారు.ఈ యాప్ ప్రాథ మికంగా వ్యవసాయ శాఖ అధికారుల అంతర్గత విధులకు, పర్యవేక్షణకు పూర్తిస్థాయిలోఅందుబాటులో ఉందన్నారు.ఎరైతులు కార్యా లయాల చుట్టూ తిరిగే పని లేకుండా, వ్యవసాయాన్ని మరింత సులభతరం, ఆధు నికం చేసేందుకు యాప్ దోహ దపడుతుందన్నారు. తొలుత ఇరిగేషన్ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నాటికి పంట కాలువకు వేసిన క్రాస్ బండ్లను పూర్తిగా తొలగిం చాలని ఆదేశించారు. అదేవిధంగా రైతులు వరి నారుమళ్లు వేసేందుకు సిద్ధం కావాలని సాగునీరు త్వరలో తమ తమ ఆయకట్లకు పంట కాలువల ద్వారా రానున్నద న్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి జిల్లా వ్యవసాయ అధికారి ఎం వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు

# చిన్న వెంకన్నకు హుండీలు ద్వారా రూ 2.42 కోట్ల ఆదాయం

ద్వారకాతిరుమల,(కింగ్ )





ప్రముఖ పుణ్యక్షేత్రశ్రీ ద్వారకా తిరుమలహౌచిన్న వెంకన్న హుండీల లెక్కింపు ప్రమోద కళ్యాణ మండపం లో సోమవారం ఉదయం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా మరియు సీసీ కెమేరాలు పర్యవేక్షణలో లెక్కింపు జరిపారు. ఈ హుండీల ద్వారా గడచిన 18 రోజుల కాలానికి నగదు రూపంలో రూ. 2,42,55,625 /- లు రూపాయల ఆదాయం లభించింది. అలాగే భక్తుల కానుకలు రూపేణా 191 గ్రాముల బంగారం ,వెండి 274 గ్రాములు లభించినట్లు మరియు చెల్లుబాటు కానీ పాతహౌ 500నోట్లు (14), 1000 నోట్లు (1) , 2000 నోట్లు (0) వలు దేశాల విదేశీ కరెన్సీహౌ లభించినట్లుహౌఆలయ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఈ హుండీలు లెక్కింపులో దేవాలయ అధికారులు, కేశఖండన శాల సిబ్బంది,అర్చకులు ,సేవకులు పాల్గొన్నారు.

# రూపాంతర చర్చి కమిటీ ఆధ్వర్యంలో నానిబాబుకు సన్మానం..

భీమవరం,(కింగ్ )



భీమవరంలోని శతవార్షిక రూపాంతర దేవాలయంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత గండి నాని బాబుకు కన్స్ట్రక్షన్ కమిటీ మరియు ప్రోగ్రాం కమిటీ చైర్మన్ రేమల్లి కమల్ రాజ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ముందుగా సాలువా కప్పి పూలమాలలతో సత్కరించి పూల బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు, కమిటీ చైర్మన్ లు మాట్లాడుతూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు నానిబాబుకు అవార్డు ప్రధానం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు క్రైస్తవ సమాజంలో సంఘ సేవ, సామాజిక సేవలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని సేవ చేసే ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు దేవుని కృపతో పాటు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని వారు తెలిపారు. నాని బాబు సేవలో మరింత ముందుకు వెళుతూ మరిన్ని అవార్డులు తీసుకోవాలని తాము ప్రార్థిస్తున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫార్మర్ చైర్మన్ ఉన్నమట్ల కరుణాకర్ రావు, ప్యారిస్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ నక్క అశోక్ కుమార్ అసోసియేట్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ పాలపర్తి ప్రతాప్ అడిషనల్ పాస్టర్ రెవరెండ్ పి ఎస్ డి రత్నాకర్, పీసీసీ మరియు ఎల్సిసి సభ్యులు ట్రెజరర్ సంఘస్తులు తదితరులు సన్మానం చేసిన వారిలో ఉన్నారు.

# క్యాన్సర్ బాధితురాలిని పరామర్శించి ఆర్థిక సాయం

### యువతి వైద్య చికిత్సకు రూ.20 వేల ఆర్థిక సహాయం

భీమవరం ,(కింగ్ )



క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రాజమండ్రి మండలం నామవరం గ్రామానికి చెందిన కుమారి రామలక్ష్మి (23), ఇప్పటికే ఒకసారి శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ మళ్లీ వ్యాధి తిరగబడిన విషయం తెలుసుకున్న కృష్ణ బలిజ, పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. గంటా త్రిమూర్తులు ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, మెరుగైన వైద్య చికిత్స కోసం తన వంతు సహాయంగా రూ.20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి, రామలక్ష్మి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి శ్రీనివాసరావు, కాపా అమర్ బాబు, దువ్వ లోకేష్, కుమారి రాము, దొంగ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు 255 అర్జీలు

## జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం ,(కింగ్ )



ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను కేవలం నమోదు చేసి ఎండార్స్‌మెంట్‌లు ఇవ్వడమే కాకుండా, వాటిని సకాలంలో పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె. భాగ్యలక్ష్మి, ఎం.ఆర్.ఆర్. ప్రేమ్ కుమార్ తదితర అధికారులతో కలిసి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా మొత్తం 255 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. పి జి ఆర్ ఎస్ / రెవెన్యూ క్లినిక్ 255 అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్) విభాగానికి అత్యధికంగా 96 అర్జీలు అందగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 58, పాఠశాల విద్య శాఖకు 28, హోం శాఖకు 16 అర్జీలు అందాయి. స్వర్ణగ్రామం ▪ స్వర్ణవార్డు పథకానికి 6, ఇంధన శాఖకు 6, పౌర సరఫరాల శాఖకు 5, జలవనరుల శాఖకు 4, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 4, గృహ నిర్మాణ శాఖకు 3, సాంఘిక సంక్షేమ శాఖకు 3, అటవీ శాఖకు 3, పశుసంవర్ధక శాఖకు 2, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు 2 అర్జీలు అందాయి. అలాగే వ్యవసాయ, ఉన్నత విద్య, మహిళా ▪ శిశు సంక్షేమ, కార్మిక శాఖలకు ఒక్కొక్క అర్జీ చొప్పున స్వీకరించినట్లు వెల్లడించారు.

ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా లేదా వీవమావఝ కేంద్రాల ద్వారా నవెూదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. అలాగే ఎవవవంవఝ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు, వినతులు సమర్పించవచ్చని పేర్కొన్నారు.

# ఈ నెల 10న గౌరవ రాజీవ్ రంజన్‌మిశ్రా పర్యటన

### - ఈ సందర్శనను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా,(కింగ్ )






రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించి అధ్యయనానికి ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ గౌరవ రాజీవ్ రంజన్ మిశ్రా ఈ నెల 10న ఉమ్మడి కృష్ణా జిల్లాలో పర్యటించనున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నం కలెక్టరేట్ ప్రాంగణంలోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు తదితర వర్గాల నుంచి అభిప్రాయాలు, సూచనలు, వినతిపత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి వ్యక్తులు, సంస్థలు, సంఘాలు బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, రిజర్వేషన్ల ప్రభావం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలపై లిఖిత పూర్వక అభిప్రాయాలు ఛైర్మన్ వారికి లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని సంబంధిత వర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# నాడు జేబులు కొల్లగొట్టిన వ్యవస్థ నేడు అదే వ్యవస్థను శాసిస్తున్న కలెక్టర్

నంద్యాల /పేరుసోముల ,(కింగ్ )

గంధం చంద్రుడు (ఐఏఎస్) తన చిన్ననాటి జ్ఞాపకాలను అక్షరీకరించిన "నా సర్టిఫికెట్ కథ" కేవలం ఒక వ్యక్తిగత అనుభవం కాదు. అది ఈ దేశంలో అణగారిన వర్గాల పిల్లలు చదువు కోసం, ఒక చిన్న కాగితం ముక్క కోసం పడే ఆవేదనకు, వ్యవస్థలోని అవినీతి కోరలకు అద్దం పట్టే ఒక సజీవ సాక్ష్యం.

ఏపీ క్యాడర్ ఐఏఎస్ అధికారి గంధం చంద్రుడు తన ఫేస్‌బుక్ వాల్ పై రాసుకున్న ఈ కథ చదువుతుంటే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు. వ్యవస్థలోని అవినీతి ఒక చిన్నారి చదువుపై, ఒక పేద కుటుంబంపై ఎలాంటి మానసిక క్షోభను మిగులుస్తుందో ఆయన మాటల్లోనే



**నా సర్టిఫికెట్ కథ: నిప్పుల దారిలో నవోదయ స్వప్నం**

అది 1992వ సంవత్సరం. కర్నూలు జిల్లా కొలిమిగుండ్ల మండల రెవెన్యూ కార్యాలయం తీవ్రమైన మండుటెండల మధ్యాహ్న సమయంలో ఉంది. ఆఫీసు ఎదురుగా పది మీటర్ల దూరంలో ఒకే ఒక్క తుమ్మ చెట్టు ఉంది. ఎండ తీవ్రతకు ఆ చెట్టు ఆకులు కూడా ముడుచుకుపోయి, సరిగ్గా నీడను కూడా ఇవ్వలేకపోతున్నాయి. చుట్టుపక్కల ఎటు చూసినా ఎండమావులు తప్ప మరో నీడ జాడ లేదు. ఆ చెట్టు కింద ఉన్న ఒక చిన్న నాపరాతి అరుగు మీద పదకొండేళ్ల ఒక పల్లెటూరి బాలుడు కూర్చుని ఉన్నాడు. ఆకలి దంచేస్తోంది, ఎండ నిప్పులు కురిపిస్తోంది. కానీ ఆ బాలుడి కళ్లు మాత్రం ఆఫీసు గుమ్మం వైపే చూస్తున్నాయి. ఏ నిమిషంలోనైనా లోపల నుంచి తన పేరు పిలుస్తారేమోనన్న ఆశతో ఉన్న ఆ అబ్బాయే గంధం చంద్రుడు.

**ఐదో తరగతి విజేత.. ఏడు రూపాయల ప్రయాణం**

మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఒక పెద్దాయన వచ్చి ఆ అరుగు మీద కూర్చుంటూ, ఏం నాయనా ఇక్కడ కూర్చున్నావు, ఏం పని అని అడిగాడు. కులం సర్టిఫికెట్ కోసం వచ్చాను పెద్దాయన, అప్లికేషన్ పెట్టి నెల దాటింది, ఈరోజు ఇస్తామని మా ఊరి తలారి చెబితే వచ్చాను అన్నాడు చంద్రుడు. మరి మీ అమ్మనాన్నలు రాలేదా, ఒక్కడివే వచ్చావేం అని ఆయన అడగగా, వాళ్లు కూలి పనికి వెళ్లారు పెద్దాయన, నేను ఐదో తరగతి పాసయ్యాను, నవోదయ స్కూల్ ఎంట్రన్స్ రాస్తే సీట్ వచ్చింది, జాయిన్ అవ్వాలంటే సర్టిఫికెట్లు అన్నీ ఒరిజినల్స్ తీసుకురావాలని లెటర్ వచ్చింది, అందుకే ఒక్కడినే వచ్చాను అని సమాధానమిచ్చాడు.

ఆ ముందు రోజు రాత్రి ఇంట్లో జరిగిన ముచ్చట చంద్రుడి మనసులో కదలాడింది. తండ్రి కూలి పని నుంచి రాగానే, నాన్న నవోదయ స్కూల్లో చేరాలంటే సర్టిఫికెట్లు కావాలంట, నువ్వు వస్తావా అని అడిగాడు. తండ్రి నిస్సహాయంగా, నేను పనికి పోకపోతే ఇల్లు గడవదు కదరా, నువ్వే వెళ్లగలవా అన్నాడు. వెళ్తాను నాన్న, పేరుసోముల నుంచి తిమ్మనాయునిపేటకు రూపాయిన్నర, అక్కడి నుంచి కొలిమిగుండ్లకు రెండు రూపాయలు, రానుపోను ఏడు రూపాయలు అవుతుందని కొడుకు లెక్క చెప్పాడు. తండ్రి తన చెమట చుక్కల సంపాదన నుంచి ఒక పది రూపాయల నోటు తీసి చంద్రుడి చేతిలో పెడుతూ, డబ్బులు జాగ్రత్త నాయనా, మధ్యాహ్నం ఏదైనా కొనుక్కు తిను అన్నాడు. ఉదయాన్నే నిక్కరు జేబులో ఆ పది రూపాయల నోటును గుండెలా దాచుకుని, బస్సెక్కి కొలిమిగుండ్ల ఆఫీసుకు చేరుకున్నాడు చంద్రుడు. టికెట్లు పోగా జేబులో ఐదు రూపాయల నోటు, ఒకటిన్నర రూపాయి చిల్లర మిగిలాయి.

**అవినీతి రాబందుల నీడలో**

ఆఫీసులో క్లర్క్‌ను అడిగితే, ఎంఆర్ఓ గారు బయటకు వెళ్లారు, వచ్చేవరకు వేచి ఉండమన్నాడు. సమయం కరుగుతోంది. ఒంటి గంట, రెండు, మూడు, నాలుగు అయింది. ఆకలి కడుపును నలిపేస్తోంది. చెప్పులు లేని కాళ్లు ఆ కాలుతున్న నాపరాతి బండపై పొక్కులుక్కుతున్నాయి. కానీ చంద్రుడు అక్కడి నుంచి కదలలేదు. ఒకవేళ తను తినడానికి బయటకు వెళ్లినప్పుడు ఎంఆర్ఓ గారు వచ్చి వెళ్లిపోతే, సర్టిఫికెట్ దొరకకపోతే నవోదయ సీటు పోతుందనే భయమే అతడిని ఆ ఎండలో నిలబెట్టింది.

ఆఫీసు బయట తెల్లబట్టలు వేసుకున్న ఒక దళారీ కుర్చీలో దర్జాగా కాలు మీద కాలేసుకుని కూర్చుని ఉన్నాడు. జనాలు ఆయన ముందు చేతులు కట్టుకుని నిలబడుతున్నారు. మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో ఎంఆర్ఓ గారు వచ్చారు. అంతవరకు దర్జాగా కూర్చున్న ఆ తెల్లబట్టల వ్యక్తి ఒక్క ఉదుటున లేచి, నడుం వంచి వినయంగా నమస్కారం పెట్టాడు. అధికారం ముందు మోకరిల్లే వ్యవస్థ రూపం అది.

చంద్రుడు ఆశగా మళ్లీ లోపలికి వెళ్లాడు. ఈసారి అక్కడ ఉన్న బిళ్ల బంట్రోతు అడ్డుపడ్డాడు. నీం పని అయిపోయిందిలే కానీ, ఏమన్నా తెచ్చావా అన్నాడు సైగ చేస్తూ. పదకొండేళ్ల చంద్రుడికి ఆ మాటల అర్థం కాక నిశ్శబ్దంగా నిలబడ్డాడు. డబ్బులు తెచ్చావా లేదా అని బంట్రోతు గద్దించాడు. చంద్రుడు సమాధానం చెప్పకపోవడంతో కోపంగా చంద్రుడి ఫైలును పక్కన పడేసి, మిగతా వాళ్లకు సంతకాలు అయిన సర్టిఫికెట్లు ఇవ్వడం మొదలుపెట్టాడు. అక్కడ దారుణం జరుగుతోంది. ఒక్కొక్కరి నుంచి ఒక్కో పద్ధతిలో లంచం వసూలు చేస్తున్నాడు ఆ బంట్రోతు. కొందరిని గోడ చాటుకు తీసుకెళ్లి డబ్బులు తీసుకుంటున్నాడు, కొందరితో చేతిలో చెయ్యి కలిపి నోట్లు నొక్కుతున్నాడు.

ఆకలి, ఎండ, నిస్సహాయత తట్టుకోలేక చంద్రుడు మళ్లీ ధైర్యం చేసి, అయ్యా నా సర్టిఫికెట్ ఇవ్వండి అని అడిగాడు. సరే ఇటు రా అన్నాడు బంట్రోతు. దగ్గరికి వెళ్లడమే ఆలస్యం, ఆ బంట్రోతు రాక్షసంగా చంద్రుడి చొక్కా జేబులో చెయ్యి పెట్టేశాడు. అందులో ఉన్న ఐదు రూపాయల నోటును, చిల్లరను లాగేసుకున్నాడు. చంద్రుడు వెనక్కి జరిగి, చేతిని అడ్డుపెట్టేలోపే ఆ ఘోరం జరిగిపోయింది. ఆ తర్వాత స్టూల్ మీద సర్టిఫికెట్ పెట్టి, సీలు వేసి, ఇదిగో నీ సర్టిఫికెట్ తీసుకో అంటూ విసిరేశాడు.

సర్టిఫికెట్ చేతికొచ్చిందన్న సంతోషం కంటే, తండ్రి కష్టపడి దాచిన ఆఖరి పైసాను కూడా ఆ రాబందు లాగేసుకుందన్న వేదన చంద్రుడిని కుదిపేసింది. కళ్లలో నీళు తిరిగాయి. ఆ బంట్రోతు కరిగి కనీసం ఇంటికి వెళ్లడానికి బస్సు ఛార్జీ అయినా ఇస్తాడేమోనని ఆశగా చూశాడు. కానీ ఆ కసాయికి లంచాల వేటలో వేరే ధ్యాస లేదు.

**ఆకలి పరుగు... చీకటి ప్రయాణం**

అప్పటికే సమయం సాయంత్రం ఐదున్నర అవుతోంది. జేబులో ఒక్క పైసా లేదు. కడుపులో ఆకలి మంటలు ఎగసిపడుతున్నాయి. సొంత ఊరైన కోటపాడుకు వెళ్లాలంటే బస్సు ఛార్జీలు లేవు. అప్పుడు చంద్రుడికి కొలిమిగుండ్ల నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న బెలుం గ్రామంలో నివసించే మేనత్త చిన్న సుబ్బమ్మ గుర్తొచ్చింది.

ఇక ఆలస్యం చేయలేదు. సర్టిఫికెట్‌ను జాగ్రత్తగా చుట్టి జేబులో పెట్టుకుని కాళ్లకు పని చెప్పాడు. ఆ దారి నాపరాళ్ల గనుల దారి. సాయంత్రం ఐదు దాటితే అక్కడ మనుషులెవరూ ఉండరు. దారి పొడుగునా గతుకులు, నిర్మానుష్యం తాండవిస్తోంది. చీకటి పడుతోంది, భయం గుండెను పిండేస్తోంది. ఆకలితో శరీరం సహకరించడం లేదు. అయినా చంద్రుడు ఆగలేదు. కొద్దిసేపు పరుగు, ఆయాసం వస్తే కొద్దిసేపు నడక, మళ్లీ పరుగు తీశాడు. గుండెను, సర్టిఫికెట్‌ను అరచేతిలో పెట్టుకుని శ్వాస ఆగిపోయేలా పరిగెత్తాడు.

రాత్రి ఆరున్నర ప్రాంతంలో బెలుంలో ఉన్న అత్తగారింటికి చేరుకున్నాడు. దుమ్ము కొట్టుకుపోయిన శరీరం, ఎండిపోయిన పెదవులు, మాట్లాడటానికి కూడా లేని ఓపికతో ఉన్న చంద్రుడిని చూసి మేనత్త ఆశ్చర్యపోయింది. ఒక్కడివే వచ్చావా నాయనా అంటూ నీళ్లిచ్చింది. గబగబా నీళ్లు తాగి మంచం మీద కూలబడ్డాడు. మధ్యాహ్నం తిన్నావా రా అని అత్త అడగగా, లేదు అత్తా, కొలిమిగుండ్ల నుంచి నడుచుకుంటూ, పరిగెత్తుకుంటూ వచ్చాను అని చెప్తుంటే చంద్రుడి కళ్లలో నుంచి కన్నీళ్లు ధారగా కారాయి. జరిగిందంతా విని ఆ అత్త మనసు ద్రవించిపోయింది. వ్యవస్థను శాపిస్తూ, ఏడుస్తూనే చంద్రుడిని గుండెలకు హత్తుకుంది. అన్నం తినిపించి, రాత్రంతా ఆ చిన్నారి కాలి నొప్పులు తగ్గేలా కాళ్లు పిసికింది.

**కోటపాడులో కన్నీటి రాత్రి**

మరుసటి రోజు ఉదయం చంద్రుడు అత్త దగ్గర డబ్బులు తీసుకుని సొంత ఊరికి చేరాడు. కానీ ఆ ముందు రోజు రాత్రి వాళ్ల ఇంట్లో జరిగిన నరకం అప్పుడు తెలిసింది.

రాత్రి ఏడు గంటలకు తండ్రి కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చాడు. చిన్నోడు రాలేదా అని భార్యను అడిగాడు. ఇంకా రాలేదు అనగానే, ఆకలి, అలసట మరిచి భుజాన తువ్వాలు వేసుకుని బస్టాండుకు పరిగెత్తాడు. తిమ్మనాయునిపేట నుంచి వచ్చే ఆఖరి బస్సు రాత్రి ఎనిమిది గంటలకు వచ్చింది. ఊరి వాళ్లు దిగారు కానీ అందులో చంద్రుడు లేడు. దిగిన వాళ్లందరినీ ఆత్రుతగా అడిగాడు, అందరి నుంచీ చూడలేదు అనే సమాధానమే వచ్చింది.

రాత్రి తొమ్మిది గంటల వరకు బస్టాండులోనే పిచ్చివాడిలా ఎదురుచూశాడు ఆ తండ్రి. ఆ రోజుల్లో ఫోన్లు లేవు, సమాచారం తెలుసుకునే మార్గం లేదు. వేరే బండి మాట్లాడుకుని వెళ్దామంటే అంత స్థోమత లేదు. దిక్కుతోచని స్థితిలో ఏడుస్తూ ఇంటికి వచ్చాడు. తండ్రి ఒక్కడే రావడం చూసి తల్లి గుండె పగిలిపోయింది. పిల్లోడు వస్తే అందరం కలిసి తిందాం అని వండిపెట్టిన అన్నం అలాగే ఉండిపోయింది. ఆ రాత్రంతా ఆ దంపతులకు కంటిమీద కునుకు లేదు. తల్లి బయటకు ఏడుస్తుంటే, తండ్రి గుండెల్లోనే ఏడుస్తూ భార్యకు ధైర్యం చెప్పాడు. మరుసటి రోజు మధ్యాహ్నం చంద్రుడు క్షేమంగా ఇల్లు చేరేవరకు ఆ తల్లిదండ్రులు ఒక్క ముద్ద కూడా నోట్లోకి తీసుకోలేదు.

**ఆ కన్నీళ్లే ఒక కలెక్టర్ ని సృష్టించాయి**

ఒక నిరుపేద బాలుడి ఐదు రూపాయల నోటును దోచుకున్న ఆ ఆఫీస్ బంట్రోతు, ఆ రోజు కేవలం ఒక చిన్నపిల్లాడి జేబును మాత్రమే కొల్లగొట్టలేదు, ఆ బాలుడి ఆత్మగౌరవాన్ని గాయపరిచాడు. కానీ ఆ రోజు కారిన కన్నీళ్లు వృథా పోలేదు. ఆకలితో, భయంతో నాపరాళ్ల బాటలో చంద్రుడు పెట్టిన ప్రతి అడుగూ భవిష్యత్తులో అతను సాధించబోయే ఐఏఎస్ విజయానికి పునాది రాళ్లయ్యాయి.

వ్యవస్థలోని అవినీతిని చూసి భయపడి పారిపోకుండా, అదే వ్యవస్థను శాసించే స్థానానికి ఎదగాలనే పట్టుదలను ఆ ఐదు రూపాయల దొంగతనం చంద్రుడిలో నూరిపోసింది. అందుకే గంధం చంద్రుడు గారు కలెక్టర్ అయ్యాక కూడా, ఆఫీసులకు వచ్చే సామాన్యుల పట్ల, ముఖ్యంగా సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థుల పట్ల ఎంతో మానవత్వంతో వ్యవహరించేవారు. అది ఆయన సొంత అనుభవ పాఠం.

# శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ పాఠశాలలో.

## అనుమానాస్పద స్థితిలో కార్మికురాలు మృతి

నంద్యాల ,(కింగ్ )




నంద్యాల మండలం బాబా నగర్లో శ్రీ గురురాజా ఇంటర్ నేషనల్ పాఠశాలలో కార్మికురాలు లక్ష్మీ ( 28 ) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది.వివరాల్లోకి వెళితే నంద్యాల మండలం బాబా నగర్లో శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ పాఠశాల నూతనంగా ప్రారంభం అయింది.పాఠశాలలో కొన్ని భవనాలు నిర్మాణానికి ఛత్తీస్గఢ్ కు చెందిన కూలీలు కొందరు పనిచేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఛత్తీస్ గడ్ కు చెందిన లక్ష్మీ ఆమె కార్మికురాలు ఉదయం నుంచి పని చేసి భోజనం చేసి నిద్రించింది.కొద్దిసేపటి తర్వాత ఆమె భర్త పవన్ వచ్చి భార్య లక్ష్మీని లేపేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.వెంటనే తోటి కూలీలు,కుటుంబసభ్యులు ఆందోళన చెంది నంద్యాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షలు చేయడంతో ఆమె అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు.భర్త పవన్ ఇచ్చిన పిర్యాదు మేరకు గోస్పాడు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# జిల్లా ఎస్పీని ఆశ్రయించిన దళిత వృద్ధుడు.

## కులం పేరుతో దూషిస్తూ అవమానించడమే కాకుండా తన పొలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర పడుతున్నారని దళిత వృద్ధుడి ఆవేదన.

నంద్యాల /సిరివెళ్ల ,(కింగ్ )



శిరివెళ్ల మజార కొట్టాలపల్లి గ్రామంలో నివాసం చేస్తున్న ఐదుమల్లి అబ్రహం అలియాస్ నరసింహుడు అను నేను ఎస్సీ మాల కులముకు చెందిన పేద వాడిని నాకు భార్య ఆరు మంది సంతానం మనమండ్లు ఉన్నారు.

మా ఊరి పొలిమేర పరిధిలో 1363 సర్వే నెంబర్ లో 1993 వ సంవత్సరంలో నీరుకట్టుగా ఉన్న నాకు ప్రభుత్వం 2 ఎకరాల పొలాన్ని ఇచ్చింది ఆ పొలంలో చెట్లు తొలగించి మోద్దులు తీసివేసి గుట్టలుగా ఉన్న పొలాన్ని చదును చేసి సాగులోకి తెచ్చుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేశాను. సుమారు 6 సంవత్సరాల క్రితం నా పొలాన్ని కొనుగోలు చేస్తామని థామస్ ఒక ఎకరా, పెద్దన్న ఎకరా మొత్తం రెండే ఎకరాలు కొనుగోలు చేస్తామని నమ్మబలికి నాతో స్టాంపు పేపర్ పై ఖరారు రాయించుకున్నారు. ఖరారు రాయించుకున్న సమయం నుండి నేటి వరకు నాకు చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ఉంటే నా పొలములోకి నేను దిగి ట్రాక్టర్ కొట్టించాను.

నేను సాగులోకి దిగానని పెద్దన్న పెద్దన్న కొడుకులు మళ్ళీ, శివ మరియు తామస్ లు తెలుసుకొని నన్ను మాల లంజాకొడకా మాల పెళ్లాని దేంగా చంపుతామని మట్టిలో బూడుస్తామంటూ వృద్ధుడైన నన్ను ఏమాత్రం జాలీ దయ కనికరం చూపకుండా కులం పేరుతో దూషించి
అవమానపరిచి దౌర్జన్యానికి పాల్పడ్డారు.

తెలుగుగంగ కాలువకు అతి సమీపంలో ఉన్న నా పొలం విలువైనది. కావడంతో వారి దృష్టి నా పొలంపై పడింది వారు నా పొలాన్ని 10 లక్షలకు ఖరారు చేసుకుని ఏమాత్రం నా చేతికి డబ్బులు ఇవ్వకుండా ఖరారు వాళ్ళ దగ్గరే ఉంచుకొని నన్ను మాల లంజా కొడకా అని తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

కావున దొరవారు న్యాయ న్యాయాలు విచారించి చిలకపాటి పెద్దన్న మరియు అంగిరెడ్డి థామస్ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి నాకు
తగిన రక్షణ కల్పించి నా పొలము జోలికి వాళ్ళు రాకుండా తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీకి అర్జీ ద్వారా విన్నవించుకున్నారు.


# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 123 ఫిర్యాదులు.

**ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడిన జిల్లా ఎస్పీ.**

**చట్ట పరిదిలో న్యాయం చేస్తామని భరోసా.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

నంద్యాల ,(కింగ్ )




నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 08-06-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 123 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలి- సిఐటియు

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాముడు

ఎమ్మిగనూరు,(కింగ్ )




మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ) కార్యవర్గ సమావేశం పాత మున్సిపల్ ఆఫీసులో ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వకుండా మేస్త్రీలు అధికారులు కార్మికుల చేత శ్రమదోపిడి చేయించడం చాలా అన్యాయం అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం పాలకులు మున్సిపల్ కార్మికులు దేశభక్తులని పొగడడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు .క్షేత్రస్థాయిలో మున్సిపల్ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కార్మికులుగా గుర్తించాలని తెలిపారు. జాతీయ సెలవులు పండగ సెలవులు, సాధారణ సెలవులు ఇవ్వడంలో మేస్త్రీలు అధికారులు కార్మికులను గందరగోళం పెట్టి మీరు ఈరోజు పని చేయండి ఇంకొకసారి సెలవు ఇస్తాం అని మభ్య పెడుతున్నారు . తర్వాత కార్మికులు సెలవులు అడిగితే మా చేతిలో ఏమీ లేదు పై స్థాయి అధికారులు పర్మిషన్ కావాలి బదులిస్తూ కార్మికుల చేత సెలవులు ఇవ్వకుండా శ్రమదోపిడి చేయించడం చాలా దుర్మార్గం అన్నారు. కావున మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి కార్మికులకు రావలసిన సెలవులను ఇచ్చే విధంగా పై స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ కృషి చేయాలని ఆయన తెలిపారు. కొన్ని సచివాలయ క్లస్టర్ ఆఫీసు నందు పారిశుద్ధ్య కార్మికుల చేత అదనపు పని భారం చేయించడం చాలా అన్యాయం అన్నారు ఐదు మంది కార్మికులు పనిచేసే విధులను కేవలం ఇద్దరితో పనులు చేయించడం సరైన పద్ధతి కాదన్నారు. కావున ప్రతి కార్మికునికి పని భారం తగ్గించి తోటి ఉద్యోగస్తులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు .

# బనవాసి దగ్గర టెక్స్టైల్ పార్క్ నిర్మించి యువతకు ఉపాధి కల్పించాలి-

## డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా

ఎమ్మిగనూరు,(కింగ్ )




బనవాసి దగ్గర టెక్స్టైల్ పార్క్ నిర్మించి యువతకు ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలో సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ సమావేశం అజిత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, మాజీ జిల్లా అధ్యక్షులు సురేష్, నాయకులు విజయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని విస్మరిస్తుందన్నారు . అందులో భాగంగా బానవాసి దగ్గర టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తామని యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ హామీ ఇచ్చి అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న టెక్స్టైల్ పార్కు వస్తావని చేయకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమేనన్నారు. స్థానిక ఎమ్మెల్యే ,ఎంపీ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కోసం కృషి చేయాలన్నారు . అదేవిధంగా సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఉద్యోగాలు ఇచ్చేవరకు నిరుద్యోగ భృతి నెలకు 3 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులకు మాత్రం నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులకు ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కాబట్టి ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతను కలుపుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం డివైఎఫ్ఐ ఎమ్మిగనూరు నూతన కన్వీనింగ్ కమిటీ 13 మందితో ఏర్పాటు చేయడం జరిగింది .నూతన కమిటీ కన్వీనర్ గా ఎస్.విజయ్ కుమార్ , మరో 12 మంది సభ్యులతో కమిటీ ఎన్నుకోవడం జరిగింది

# శ్రీశైలంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం

## భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించింది

## యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం- ప్రతిరోజూ యోగా జీవితంలో భాగం చేసుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్





నంద్యాల /శ్రీశైలం ,(కింగ్ )

భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీశైలంలో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పకుండా ఆచరించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే యోగాంధ్ర కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యోగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీశైలంలో నిర్వహించిన ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో సుమారు 2,100 మంది పాల్గొని యోగాభ్యాసం చేశారు. కార్యక్రమం కోసం ఆలయ ముఖద్వారం సమీపంలోని గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయగా, గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు విస్తృత ఏర్పాట్లు చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సన్నిధిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల సూచనల మేరకు దేవస్థానం పరిధిలో యోగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం కోసం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యోగా గురువులను ఆహ్వానించామని, గత రెండు రోజులుగా సిబ్బంది, స్థానికులు, యాత్రికులకు ప్రత్యేక యోగా శిక్షణ అందించామని చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు.

యోగ సాధన వల్ల శారీరక, మానసిక సామర్థ్యాలు పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత మరియు మానసిక ప్రశాంతత పెరుగుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ప్రముఖ యోగా గురువు శ్రీ గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం సాధకులతో సూక్ష్మ వ్యాయామాలు చేయించి, ప్రణవ ధ్యానం, ప్రాణాయామం నిర్వహించారు. ప్రాణాయామం ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ యోగాసనాలను అభ్యసింపజేశారు. యోగాభ్యాస సమయంలో ప్రతి ఆసనానికి సంబంధించిన ప్రయోజనాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ వివరించారు. త్రికోణాసనం, ఉత్థాన పాదాసనం, అర్ధ హలాసనం, శలభాసనం వంటి ఆసనాలతో పాటు కపాలభాతి, అనులోమ-విలోమ, శీతలి, భ్రామరి తదితర ప్రాణాయామ విధానాలను నిర్వహించారు. శారీరక ఆసనాలు, శ్వాస నియంత్రణ, ధ్యానం, ప్రాణాయామం యోగాలోని ప్రధాన అంశాలని తెలిపారు. చివరగా శాంతి మంత్రాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకటశివ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు, జిల్లా నోడల్ అధికారి డా. వాణి, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు జి. గంగమ్మ, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన డా. దీవి హయగ్రీవాచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించి యోగా విశిష్టత, యోగ సాధన ద్వారా కలిగే ఆధ్యాత్మిక అనుభూతులను విశదీకరించారు. అనంతరం యోగా గురువులు, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు విశిష్ట అతిథులను శ్రీస్వామి-అమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు



బనగానపల్లె:,(కింగ్ )

బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్( ఏపీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ జి .మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, రాయితీల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు .అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ,పక్క గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులో మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి ,సూర్య నర సింహారెడ్డి, కార్యదర్శి షాషావలి, మండల గౌరవ అధ్యక్షులు ఎం రఘురామిరెడ్డి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య ఉపాధ్యక్షులు నేను సైతం మధు ప్రధాన కార్యదర్శి సూర్య రాజేష్ సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, వెంకట రాముడు, జర్నలిస్టులు టీవీ5 సుబ్బయ్య, ఆర్ టి వి ఓబులేసు, బాలయ్య, మనోహర్, కుమారస్వామి, ఈ. వెంకటరమణ గౌడ్, దస్తగిరి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాల కాలం చేతివాటం చూపించిన హెడ్ కానిస్టేబుల్

బనగానపల్లె ,(కింగ్ )

కానిస్టేబుల్ చేతివాటం జైళ్ల శాఖ న్యూజూ పెట్రోల్ బంకులో 2022 నుండి 2025 వరకు 74 లక్షలు మాయం చేసిన కానిస్టేబుల్ పని చేసే వారికి కస్టమర్లు ఫోన్ పే కొట్టినది బాయ్స్ నుండి కానిస్టేబుల్ తన ఫోన్ పే కు కొట్టించుకొనే వాడు. మాయం చేసిన సొమ్మును తన సొంత అవసరాలకు వాడుకున్న కానిస్టేబుల్ రామంచంద్ర రెడ్డి కానిస్టేబుల్ పై ఫిర్యాదు చేసిన జైల్ సూపరింటెండెంట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.





# ప్రజా ప్రభుత్వానికి... రెండేళ్ళు కార్యక్రమంలో పాల్గొన్న APSSDCL చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



నంద్యాల ,(కింగ్ )

నంద్యాల చాపిరేవులలో ఎస్.ఆర్.ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశంపార్టీ నంద్యాల జిల్లా స్థాయిలో ప్రజా ప్రభుత్వానికి... రెండేళ్ళు కార్యక్రమం నంద్యాల జిల్లా అధ్యక్షురాలు & ఎమ్మెల్యే గౌరు చరితమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇంఛార్జ్ మంత్రివర్యులు & రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు బి.సి.జనార్ధన్ రెడ్డి మరియు జిల్లా లోని ఎమ్మెల్యే లు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."